ఆదివారం

ప్రజాశక్తి

సెప్టెంబర్ 29, 2002



అంబరాన్ని తాకే
క్రీడాసంబరం

ఆసియాడ్

హేపీ బర్త్‌డే

(29-9-2002 నుండి 5-10-2002 వరకు)

పి. యశ్వంత్ భార్గవ్
7సం॥, 29.9.1995
వాణి-మోహన్‌రావు ఆరేంపుల- ఖమ్మం జిల్లా

నసీఫ్ అమీనా సెప్టెంబర్ 29
ఆసియాబేగం-మహ్మద్‌రఫీ
అమరచింత-ఎం.నగర్ జిల్లా

లిఖిత్ యామిని 1సం॥, 29.9.2001
లక్ష్మి-చంద్రశేఖర్‌రావు
నాయుడుతోట-విశాఖ

గోర్ల తరుణ్ 2సం॥, 30.9.2000
ప్రమీల-రాము పెదబోరబండ-
విజయనగరం జిల్లా

జి. ఆదిత్య 9సం॥, 30.9.1993
కమలజ్యోతి-నాగమల్లేశ్వరరావు
ప్రత్తిపాడు-గుంటూరు జిల్లా

ఎం. హిమబిందు 7సం॥, 30.9.1995
ప్రసాదమ్మ-వెంకటరాముడు
చెన్నేకొత్తపల్లి-అనంతపురం జిల్లా

ఎం. వివేక్ 5సం॥, 1.10.1997
సత్యవతి-శ్రీనివాసరావు
కవాడిగూడ-సికింద్రాబాద్

కె. శరత్ 5సం॥, 1.10.1997
సుధ-గద్దైన్న
జవహర్‌నగర్ హైదరాబాద్

కె. సుష్మ అక్టోబర్ 2
చంద్రిక-కృష్ణ
మంగళగిరి-గుంటూరు జిల్లా



అర్షద్ అలీ బేగ్ 5సం॥, 2.10.1997
షంషాద్-జాఫర్‌బేగ్
పీలేరు-చిత్తూరు జిల్లా

డొల్లు ధాత్రి అక్టోబర్ 2
పార్వతీపురం
విజయనగరం జిల్లా

డి. మణిశంకర్ అక్టోబర్ 3
మీనా-మహేష్
పాలకొల్లు-ప.గో. జిల్లా

పి. మణీష్ 1సం॥, 3.10.2001
రత్న-వెంకట్
పాలకొల్లు-ప.గో. జిల్లా

ఆర్. విజయ్‌కాంత్ 6సం॥, 3.10.1996
జ్యోతిరాణి-కోటేశ్వరరావు
ప్రత్తిపాడు-గుంటూరు జిల్లా

కె. కావ్యశ్రీ 3సం॥, 3.10.1999
లక్ష్మి-బంగార్రాజు
విజయనగరం



బలిరెడ్డి ప్రవీణ్ 8సం॥, 4.10.1994
పద్మావతి-చిట్టిబాబు
ఉక్కునగరం-విశాఖ

ఐ. ప్రణయ భాస్కర్ 9సం॥, 5.10.1993
వెంకటలక్ష్మి-వెంకటేశ్వరరావు
ఎ.వేమవరప్పాడు-అమలాపురం

టి. శివప్రసాద్ 2సం॥, 5.10.2000
పద్మావతి-సుబ్రహ్మణ్యం
కడప

హిమచంద్ర కుమార్ 6సం॥, 5.10.1996
కవిత-నరేంద్రదేవ్
జి.ఆర్.గుట్ట-వరంగల్

రాచెల్ మేరిచరిష్మా
1సం॥, 30.09.2001
ఎన్.ఆర్.[illegible]-పద్మశ్రీ, విజయనగరం

ఉదయ్ కిరణ్
1 సం॥, 30.09.2001
ఉమారాణి-ఉమ్మయ్య, వరంగల్

గేరా స్నేహ
1సం॥, 3009.2001
[illegible]-టి. విజయవాడ

గండు అభినవ్‌గౌడ్
1 సం॥, 3.10.2001
కోటమ్మ-అంజయ్య గౌడ్, నల్గొండ

సయ్యద్ మజిద్
1 సం॥, 5.10.2001
సయ్యద్ మక్బూల్

కోటా శ్రీఅలేఖ్య
4 సం॥, 30.09.1991
ఉష-కె.పి.రావు, కృష్ణాజిల్లా

ఈ ఎయిడ్స్ వస్తుంది. పవిత్ర దాంపత్యజీవనం సాగించాలని ప్రజలకు తెలియచేయాలి.

ఇంజెక్షన్లకు వాడే సూదులు డిస్పోజబుల్ వాడేలా ఈ విషయంలో గ్రామగ్రామాల్లో ఉన్న ప్రయివేటు వైద్యులు, రోగులు గుర్తించాలి.

ఏ రోగికైనా రక్తం ఎక్కించేటప్పుడు రక్తదాత ఇచ్చే నెత్తురును పరీక్షచేసి మాత్రమే స్వీకరించాలి.

ముఖ్యంగా ఎయిడ్స్‌కు గురి అయిన రోగి - ధైర్యాన్ని తెచ్చుకుని మిగిలిన రోజులను సక్రమంగా శాంతిగా గడపాలి. ముఖ్యంగా వివాహితులు తమ జీవిత భాగస్వామికి తెలిపి తమ ద్వారా మరొకరికి ఈ వ్యాధి సోకకుండా జాగ్రత్త వహించాలి.

అపోహలు వద్దు:

ఎయిడ్స్ సోకిన వ్యక్తి మానసికంగా, శారీరకంగా కృంగిపోతాడు. ప్రజలలో ఈ రోగి పైనా రోగం పైన అనేక అనుమానాలు వున్నాయి.

ఇది అంటురోగం కాదన్న నిజాన్ని అందరూ గుర్తించాలి.

ఈ వ్యాధిసోకిన వారితో సహజీవనం చేసినాగాని, వారితో కలిసి భుజించినా, వారితో కరచాలనం చేసినా, వారితో దగ్గరగా మసలినా ఈ వ్యాధి రాదు అన్నది గుర్తించి ఈ రోగులను ఆదరించడం మానవతా ధర్మం. ఎయిడ్స్ వ్యాధి వుందని తెలియగానే విపరీతమైన మానసిక సంఘర్షణకు లోనవడం సహజం. ఇతనిని కన్నవాళ్ళు, అయినవాళ్ళు, కావలసిన వాళ్ళు, కట్టుకున్న వాళ్ళు అందరూ వెలివేసి అతన్ని మృత్యువుకు మరింత చేరువ అయ్యేలా చేయడం కూడా జరుగుతుంది. ఇది చాలా దురదృష్టం.

అందుకే ఈ రోగులపట్ల ప్రేమ, ఆదరణ తప్పనిసరిగా చూపించాలి. ఈ వ్యాధి సోకినవారు ఈ వ్యాధిని తమనుండి మరొకరికి సంక్రమించకుండా జాగ్రత్త వహించాలి.

అక్షరజ్ఞానం లేనివారికి కూడా అర్థమయ్యేలా వివిధ కార్యకలాపాల ద్వారా ఎయిడ్స్ పట్ల అవగాహన పెంపొందించటం అవసరం. బోస్టన్‌లోని మాసాచూసెట్స్‌లో ఉన్న న్యూ ఇంగ్లండ్ ప్రైమరీ సెంటర్‌కు చెందిన వైద్యులు దీనికి మందు కనుక్కున్నాం అని ప్రకటించినా దానిపై ధైర్యం లేదనే చెప్పాలి. ఎందుకంటే ఇది ఇంకా మనుష్యులపై ప్రయోగించలేదు. అందుబాటులోకి రావచ్చు. రాకపోవచ్చు. అందుకే మానవాళిని అంతం చేయబోతున్న ఈ భయంకర ఎయిడ్స్ వ్యాధిని నివారించడం మనల్ని మనం కాపాడుకోవడమేనన్న సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి ప్రజలను అప్రమత్తులను చేయడం తమ బాధ్యతగా స్వీకరించడం మన విధి. ❖



❋ డాక్టర్ గారూ! మా పాప వయస్సు రెండు సంవత్సరాలు. ప్రతినెలా జలుబు, దగ్గు, జ్వరం వస్తున్నాయి. ప్రతిసారీ డాక్టర్‌కు చూపించి, నోవోమాక్స్, క్రోసిన్ వాడుతున్నాము. ప్రతినెలా ఇలా ఎందుకు వస్తుందీ కారణం తెలియలేదు. వివరించగలరు.

- జి.ఆర్., హైదరాబాద్

ఎలర్జీలాంటి కొన్ని ప్రత్యేక కారణాలు తప్పిస్తే సామాన్యంగా కొందరు పిల్లల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం మూలంగా ఇలా చీటికి మాటికి జలుబు, దగ్గుల బారిన పడుతుంటారు. వయస్సు పెరిగే కొద్దీ ఇవి వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ప్రస్తుతానికి మంచిపోషకాహారమిచ్చి రోగనిరోధక శక్తిని పెంచే ప్రయత్నం చేయాలి.

❋ మా పాపకు ఆరు సంవత్సరాలు. ఎదుగుదల ఉండటం లేదు. ఎటువంటి ఆహారం పెట్టాలో సలహా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

ఎస్.ఆర్. గుంటూరు

మీ పాప బరువెంతో రాయలేదు. వయస్సుకు తగ్గ బరువుందో లేదో చూసుకోండి. ఆరు సంవత్సరాల వయస్సు గల బాలిక 19 కేజీల బరువుండాలి. ఒకవేళ బరువు తక్కువగా వుంటే మాంసకృత్తులు, కాల్షియం అధికంగా గల ఆహారమివ్వాలి. ఇవి పెరిగే పిల్లలకి అత్యవసరం. పాలు, పాల ఉత్పత్తులు, గ్రుడ్లు,చేపలు, మాంసం శాఖాహారులైతే పప్పుధాన్యాలు మొదలగునవి అధికంగా ఇవ్వాలి.

డాక్టర్ జి.ఎస్.కె.శేఖర్, హైదరాబాద్

★★★

నా వయస్సు 22 సంవత్సరాలు. నాకు పిప్పి పన్ను వుంది. రెండు సంవత్సరాల క్రితం బాగా నొప్పి వచ్చింది. పిప్పి పన్ను మీద కిరోసిన్ పెట్టమని ఎవరో చెబితే పెట్టాను. అప్పుడు తగ్గింది. మళ్ళీ ఇప్పుడు బాగా నొప్పి వచ్చింది. కాని ఈసారి అలా కిరోసిన్ పెడితే తగ్గలేదు. డాక్టర్‌ని సంప్రదిస్తే పన్ను తీయించుకోవడం తప్ప మందులతో తగ్గే మార్గమేమీ లేదన్నారు. నేను ఈ వయస్సులో పన్ను పీకించుకుంటే బాగుండదు కదా ఏదైనా సలహా ఇవ్వగలరు.

- అరుణ, విజయవాడ

అరుణగారూ! ఈ ఆధునిక యుగంలో కూడా పిప్పి పన్ను మీద పసర్లు, కిరోసిన్ పోస్తున్నారంటే ఏమనాలి? ఎవరైనా పెట్రోలు పోయమన్నా పోసేటట్లు ఉన్నారు మీరు. మీకు రెండు సంవత్సరాల క్రితం పన్ను నొప్పి వచ్చిందంటే అప్పటికే అది చాలా మట్టుకు పాడైపోయినట్లు లెక్క. అంటే కనీసం అయిదు సంవత్సరాలుగా మీరు ఆ పన్ను పట్ల అశ్రద్ధ చూపిస్తున్నారు. అప్పట్లోనే దంత వైద్యులను సంప్రదించి ఉంటే మీరు పన్నును కోల్పోయే పరిస్థితి ఉండేది కాదు. పన్నును తీయించుకోవడానికి వయస్సుతో సంబంధం లేదు. అదే ఆఖరి చికిత్స అని మీకు డాక్టర్ చెబితే మీరు నిర్భయంగా పన్ను తీయించుకోండి. "మూల చికిత్స" (RCT) వీలవుతుందేమో ఆఖరిసారిగా మీ డాక్టర్‌గారిని అడగండి. ఒకవేళ పన్ను తీయించుకోవడం తప్పనిసరి అయినప్పుడు, కృత్రిమ దంతాలు అమర్చుకోవచ్చు. ఆధునిక దంత వైద్యంలో, సహజ దంతాలను - కృత్రిమ దంతాలను పసికట్టలేని చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. ప్రయత్నించండి. ఈ విషయంలో అనవసర అనుమానాలకు తావులేదు.

డాక్టర్ కె.ఎల్.వి.ప్రసాద్, డెంటల్ సర్జన్, హన్మకొండ

అంపశయ్య నవీన్

దేవుని మనుషుల దురాగతాలు

"ఈ మధ్య దొంగబాబాల సంఖ్య, దొంగస్వాముల సంఖ్య బాగా పెరిగినట్టుంది. నిన్ననే ఓ పేపర్లో చదివాను - ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులు ఏడుగురు దొంగస్వాముల్ని పట్టుకొని అరెస్ట్ చేశారట. వాళ్ళ దగ్గర కోట్లరూపాయల నగదు, కోట్ల రూపాయల విలువ చేసే ఇతర ఆస్తులు దొరికాయట. ఇలాంటి వార్తల్ని ఎన్నోసార్లు మనం వింటూనే ఉన్నాం. వార్తా పత్రికల్లో చదువుతూనే ఉన్నాం. అయినా ప్రజలు ఈ దొంగస్వాముల్ని నమ్ముతూనే ఉన్నారు. వాళ్ళకు తమ సర్వస్వాన్ని అర్పిస్తూనే ఉన్నారు. ప్రజలు ఇంత మూర్ఖంగా ఎందుకు ప్రవర్తిస్తారంటారు" అంటూ వచ్చాడు మా పక్కింటి పుల్లారావు.

"అవును... మీరు చదివిన వార్తను నేనూ చదివాను. ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, కాగజ్‌నగర్ డివిజన్లలో ఈ దొంగస్వాముల బెడద మరీ ఎక్కువైపోయిందట. వీళ్ళ ఆగడాలకు అక్కడి అమాయక ప్రజలెందరో బలైపోయారట. అలా బలైపోయిన కొందరు ఈ దొంగ బాబాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకందించారట. దాంతో పోలీసులు రంగంలోకి దిగి ఏడుగురు దొంగ బాబాల్ని పట్టుకున్నారట. వీళ్ళందరూ మేము దేవుళ్ళమనీ, మాకు దైవిక శక్తులున్నాయని చెప్పుకుంటూ ప్రజల్ని నమ్మించారు. నిరక్షరాస్యులు ఇలాంటి దొంగబాబాల మోసాలకు గురవుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. కానీ చదువుకున్న వాళ్ళు, పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్న వాళ్ళు కూడా ఈ దొంగ బాబాల్ని నమ్మడమేమిటి? చదువు మనలో శాస్త్రీయ దృక్పథాన్ని కల్గించాలి. రుజువులు లేకుండా దేన్నీ నమ్మవద్దని చదువుకున్న వాళ్ళకు తెలియాలి. కానీ కొన్నిసార్లు చదువుకున్న వాళ్ళల్లో ఈ మూఢ విశ్వాసాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఏమీ చదువుకోకపోయినా కొందరిలో ఈ శాస్త్రీయ దృక్పథం బలంగా ఉంటుంది.

సమస్యేమిటంటే మనలో చాలా మంది ఏదో ఒక సమస్యతో సతమతమవుతుంటాం. ఎవడో అనామకుడు కాషాయ వస్త్రాలు ధరించి, నేనో బాబాననో, స్వామిననో చెప్పుకొని, నాలో దివ్యశక్తులున్నాయనీ, మీ సమస్యలన్నింటినీ క్షణంలో పరిష్కరిస్తానని వచ్చాడనుకోండి. వాడిని వీళ్ళు నమ్మేస్తారు. వాడేవో కొన్ని ఇంద్రజాలపు ట్రిక్కుల్ని - శూన్యంలోంచి విభూదిని తెప్పించటం లాంటివి చూపించగానే వాడు సాక్షాత్ దేవుడేనని నమ్మేస్తారు. వాడు విభూదినో, తాయెత్తునో వీళ్ళ చేతుల్లో పెట్టి నువ్వు కోరుకున్నది జరుగుతుంది పొమ్మంటాడు. ఒకరిద్దరికి యాదృచ్ఛికంగా ఏదో మంచి జరిగిందనుకోండి.. ఆ బాబా మీద అక్కడి ప్రజలకు విపరీతమైన నమ్మకం కలుగుతుంది. కొన్నిసార్లు ఎవరికీ ఏమంచీ జరగకపోయినా ఈ దొంగ బాబాలు వాళ్ళ మనుషుల ద్వారా చాలా మందికి మంచి జరిగినట్లు ప్రచారం చేయిస్తారు. దాంతో ప్రజలు ఈ దొంగబాబాల దగ్గరకు పరుగెత్తుతారు. ధనం రూపంలో, వస్తువుల రూపంలో కానుకల్ని సమర్పించుకుంటారు. ఉదాహరణకు ఆదిలాబాద్ జిల్లాలోని రామకృష్ణాపూర్‌లో అరెస్టయిన ఓ దొంగ బాబాను తీసుకుందాం.... ఈయన పేరు మౌలానా అబ్దుల్ సలీం బాబా అన్సార్... ఈయన పదేళ్ళ క్రితం ఉత్తర ప్రదేశ్ నుంచి ఆదిలాబాద్ జిల్లాకొచ్చాడు. సింగరేణి బొగ్గు గనుల్లో పని చేసే ఉద్యోగస్తులుండే కాలనీల్లో తిష్టవేశాడు. తన దగ్గర దైవికశక్తులున్నాయని కొన్ని ఇంద్రజాలపు ట్రిక్స్ ద్వారా ప్రజల్ని నమ్మించాడు. మన పిచ్చి ప్రజలు ఇలాంటి వాళ్ళను చాలా త్వరగా నమ్మేస్తారు కదా... జనం తండోపతండాలుగా ఇతని దగ్గరకు రావడం

మొదలెట్టారు. అలా వచ్చిన వాళ్ళందరి నుండి కానుకల్ని తీసుకొని వాళ్ళకేవో మందుల్ని, తాయెత్తుల్ని ఇస్తుండేవాడు - వాటిల్లో ఏవో దివ్యశక్తులున్నాయన్న నమ్మకం వల్ల వాళ్ళకు మానసికమైన ఓ తృప్తి లభించడం... తాత్కాలికంగా వాళ్ళకు వాళ్ళ జబ్బు నయమయినట్టు అనిపించడం... ఇలా జరగడం కేవలం మానసిక కారణాల వల్లనేనని వాళ్ళు తెలుసుకోలేకపోవడం - మొదలైన కారణాల వల్ల ఈ బాబాలో నిజంగానే దివ్యశక్తులున్నాయని జనం నమ్మేశారు. త్వరలోనే ఇతడు కోట్లు సంపాదించేశాడు. అయితే ఎంతటి మోసగాడైనా కొందర్ని కొంతకాలం వరకే మోసగించగలడు. అందర్నీ అన్ని కాలాల్లోనూ మోసగించలేడు. ఈ దొంగ బాబాల వల్ల ఘోరంగా మోసపోయిన ఓ పెద్ద మనిషి పోలీసులకు ఈ దొంగ బాబాను గూర్చినసమాచారాన్నంతా అందజేశాడు. పోలీసులు ఈ అన్సారీగారి ఆశ్రమం మీద దాడి చేశారు. "దాంతో ఈ బాబాగారి గుట్టురట్టయిపోయింది. అలాగే మంచిర్యాల పట్టణంలో జరిగిన ఇలాంటిదే మరో సంఘటనను గూర్చి చెబుతాను వినండి.

చల్లా శ్రీనివాస్ అనే ఓ వ్యక్తి నేను దేవుడి మనిషినని చెప్పుకొని 'గాయత్రిమాతా పీఠం' అనే పేరుతో ఓ పీఠాన్ని స్థాపించాడు. ఏ కోరికంటే ఆ కోరికను తీర్చే శక్తి తనలో ఉందని ప్రజల్ని నమ్మించాడు - వేలకు వేల రూపాయల్ని వాళ్ళ దగ్గర్నుంచి లాగేశాడు. అతడో గొప్ప బూటకపు స్వామి అని ప్రజలు చాలా ఆలస్యంగా తెలుసుకున్నారు.. ఇలా ఎందరో మోసగాళ్లు మేం స్వాములమని, బాబాలమని, సాక్షాత్ దేవుడి దూతలమని చెప్పుకుంటూ సమాజం మీద పడి ప్రజల్ని దోచుకుంటున్నారు..

ప్రతి మనిషిలోనూ ఎపుడో అప్పుడు నేనెందుకు పుట్టాను, ఈ భూమ్మీద నా కర్తవ్యమేమిటి, చనిపోవడంతో ఈ జీవితం అయిపోతుందా, లేక మరో జన్మ ఉంటుందా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి.... ఆ ప్రశ్నలకు ఎవరి మేధోస్థాయిని బట్టి వాళ్ళు సమాధానాలు చెప్పుకుంటారు... అయితే చాలా మంది దేవుడనే వాడొకడున్నాడనీ, ప్రతీది వాడు నిర్ణయించినట్టే జరుగుతుందనీ సులభంగా నమ్మేస్తారు. అలా నమ్మడానికి కారణం తరతరాలుగా మన మత గురువులు చేసిన ప్రచారం. వీళ్ళు సామాన్య మానవుల్లో ఉత్పన్నమయ్యే ప్రశ్నలకన్నింటికీ చాలా సులభమైన సమాధానాలు చెప్పేశారు. సమాజంలో ఆర్థికపరమైన వ్యత్యాసాలెందుకు న్నాయంటే పూర్వజన్మలో ఆచరించిన కర్మల్ని బట్టి ఒకడు ధనవంతుడుగా, మరొకడు పేదవాడుగా పుడ్తున్నాడన్నారు. దీన్ని ప్రజలు నమ్మారు. కొందరిలో దైవిక శక్తులుంటాయని, వాళ్ళు ఆచరించిన కర్మల ఫలితంగానే వాళ్ళకా దైవిక శక్తులొస్తాయని కూడా ప్రజల్ని నమ్మించారు... ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలకు సత్వర పరిష్కారం కావాలి... దైవిక శక్తులున్నవాళ్లు అలాంటి పరిష్కారాల్ని ఇవ్వగల్గుతారు. పూర్వం అలాంటి దైవిక శక్తులున్న వాళ్లు ఎంతోమంది ఉండేవాళ్ళని వాళ్లు ఎన్నో అద్భుతాలు చేశారని ప్రజల్ని నమ్మించే ఎన్నో కథల్ని వారు ప్రచారం చేశారు. ఈ కథలన్నీ మన ప్రజల నరనరాల్లో జీర్ణించుకుపోయాయి. అందువల్లనే అద్భుతాల్ని మన వాళ్ళు సులభంగా నమ్మేస్తారు. ఎవరిలోనూ దైవిక శక్తులనేవి ఉండవని, అందరూ మనలాంటి మనుషులేనని, కార్యకారణ సంబంధం లేకుండా ఈ ప్రపంచంలో ఏదీ జరగదని మన ప్రజలు తెలుసుకునేట్టుగా మన విద్యావిధానాన్ని రూపొందించాలి. ప్రజలు శాస్త్రీయ దృక్పథం అలవరచుకొని, దాన్ని నిత్య జీవితంలో ఆచరించకలిగినప్పుడే మనకీ దొంగ బాబాల బెడద తప్పుతుంది" అన్నాన్నేను.

అయితే నేను కాదు...

ఒకసారి ఇద్దరు వ్యక్తులు హడావుడిగా పరిగెత్తుకుంటూ రుద్దీన్ ఇంటికి వచ్చారు.

వారిని చూసిన నసీరుద్దీన్ 'ఏమిటి సంగతి' అని అడిగాడు.

'ఇప్పుడే మార్కెట్లో ఒక ప్రమాదం జరిగింది. ఒక ఎద్దుల డి ఒక వ్యక్తిని గుద్దుకుంది. ఆ వ్యక్తి అచ్చం నీలాగే ఉన్నాడు. ననుకొని ఈ విషయం నీ భార్యతో చెబుదామని వచ్చాం' న్నారిద్దరూ కంగారుగా.

నసీరుద్దీన్ తాపీగా...' ఆ వ్యక్తి నా అంత ఎత్తు ఉంటాడా?' అడిగాడు.

'అవును' అన్నారిద్దరూ.

'నాలాగా పొడుగు గడ్డం ఉందా?' మళ్ళీ అడిగాడు రుద్దీన్.

'అవును ఉంది' అన్నారు వారు.

'అతను ఏ రంగు చొక్కా వేసుకున్నాడు' అడిగాడు రుద్దీన్.

'గులాబీరంగు చొక్కా' అని చెప్పాడు వారిలో ఒకడు.

'హమ్మయ్య...గులాబీ రంగు చొక్కా నాకు లేదు. కనుక వ్యక్తిని నేను కాదు' అన్నాడు.

చిన్నారి చిత్రకారులు

ఎ. మణికాంత్, 5వ తరగతి
రూపా స్కూల్, భద్రాచలం

ఎం. నవ్య, 9వ తరగతి
జ్ఞానజ్యోతి విద్యామందిర్, పుతూరు

కె. యాకయ్య, 8వ తరగతి
జడ్‌పి స్కూల్, నర్సింహులపేట


డి. శోభన్‌బాబు, 10వ తరగతి
రాహుల్‌స్కూల్, భూపాలపల్లి

కలంస్నేహం

పేరు : వి. ప్రసన్న లక్ష్మి
వయసు : 14 సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు : ఆటలు ఆడటం, పాటలు పాడటం, జనరల్ బిట్స్, పుస్తకాలు చదవడం
పూర్తి చిరునామా : డాటరాఫ్ మోహన్‌రావు, రాహుల్ స్కూల్, వైకుంఠపురం, చీరాల, ప్రకాశం జిల్లా-523155

పేరు : బి. ధాత్రి
వయసు : 14 సం॥
చదువు : 9వ తరగతి
హాబీలు : కథలు చదవడం, ఆడుకోవడం
పూర్తి చిరునామా : డాటరాఫ్ బి. వెంకటేశ్వరరావు, రాహుల్ స్కూల్, వైకుంఠపురం, చీరాల, ప్రకాశం జిల్లా-523155

పేరు : ఒ. వేణు
వయసు : 15 సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు : చదువుకోవడం, ఆటలు ఆడటం
పూర్తి చిరునామా : సన్నాఫ్ శ్రీను, రాహుల్ స్కూల్, చీరాల, ప్రకాశం జిల్లా-523155

వివిధ దినోత్సవాలు

షనల్ యూత్ డే	: జనవరి 12
ర్మీడే	: జనవరి 15
పబ్లిక్ డే	: జనవరి 26
డే	: మే 1
ట్ ఇండియా డే	: ఆగస్టు 9
ండిపెండెన్స్ డే	: ఆగస్టు 15
చర్స్ డే	: సెప్టెంబర్ 5
ంధీ జయంతి	: అక్టోబర్ 2
షనల్ ఇంటిగ్రేషన్ డే	: అక్టోబర్ 4
యిర్ ఫోర్స్ డే	: అక్టోబర్ 8
స్టాఫీస్ డే	: అక్టోబర్ 9
ల్డ్రన్స్ డే	: నవంబర్ 14
ం డే	: డిసెంబర్ 4

డాట్‌కామ్.

మీకు ఇంటర్నెట్‌లో బాలనేస్తాలతో స్నేహం చేయాలని వుందా? అలాగే రకరకాల కథలు, వ్యాసాలు చదవాలని ఉందా, వెంటనే మీరు కింది సైట్‌లోకి వెళ్ళి మీరు రిజిష్టర్ చేసుకోండి.

www.babloo.com

రుక్మిణి

“పని - ఆహారం - బియ్యం - స్వర్ణాంధ్ర - బ్యాంకువారు - పథకాలు - ప్రజలు - ప్రతిపక్షం... ప్చ్... మీకెవరికీ అంతుపట్టని అద్భుత రహస్యాలు నేనివాళ చెప్పబోతున్నానని మీకు తెలియజేసుకుంటున్నాను.

విలేకర్లందరూ చెవులు చాటల్లా రిక్కరించారు. టోటల్‌గా ‘బియ్యం’ పథకం ‘దయ్యం’లా మారిపోవడంతో కిందిస్థాయి పచ్చచొక్కాల నాయకులూ... కార్యకర్తలూ హడలి పోతున్నారు - అసలు కేంద్రం ఈ బియ్యాన్ని తమ పార్టీ కార్యకర్తల జేబులు నింపడానికీ.. బొర్రలు పెంచి బుల్లి బుల్లి కంట్రాక్టర్లను పర్మినెంటు పచ్చచొక్కా కార్యకర్తలుగా తయారు చేసుకోవడానికే అట్లా పంపిస్తుందనే వాదన చేసిన వాళ్ళు అదంతా ఇట్లా ‘కంపు’ గొట్టడం నచ్చక మొహాలు మాడ్చుకున్నారు-

“జనానికేం పనుల్లేవు - అందుకే మా బియ్యం లారీలోడ్లను పట్టుకుంటున్నారు. అసలు వాళ్ళకేం హక్కుంది! ప్రతిపక్షం వాళ్ళు ఈర్ష్యా ప్లన్ కుట్రతో ఈ ప్రచారానికి తగులుకున్నారు - బియ్యం మావి! మావంటే ప్రజలవి! ప్రజలంటే మేమే!” మరో మంత్రి కేకలు పెట్టాడు!

“పాలన చేయడం తేలిక్కాదు - తెలివిగావాలె - మా చెంద్రబాబుగారికా తెలివుంది. పక్క రాష్ట్రాల వారితో మంచి సంబంధాలు కలిగుండాలె! జయలలిత గారికీ... మహారాష్ట్ర ప్రజలకీ బియ్యం ఇబ్బంది కలిగి పోతుంటే మనం బియ్యాన్ని అక్కడికి తరలించడం మన పార్టీ మానవతా విలువలకు మచ్చుతునక...

ఇంకా ఈ సమస్య మీద పట్టిన ‘దయ్యా’న్ని వదిలించడానికే బాబుగారు భారీ విలేకర్ల సమావేశం పెట్టారు.

చంద్ర : రాష్ట్రంలో బ్రహ్మాండగా ‘మౌలిక వనరులు’ పెరగడానికి బియ్యం పథకం తోడ్పడింది. ఇంత బ్రహ్మాండంగా పథకం భారతదేశంలో ఏ రాష్ట్రంలోనైనా అమలయ్యిందా? కాలేదు! అయితే గజరాజు పయనించేటపుడు చిన్న చిన్న కలుపు మొక్కలు కాళ్ళకింద పడటం సహజం! అక్కడక్కడ బస్తా... అరబస్తా.. పదీ పాతిక కిలోల బియ్యం దారి తప్పవచ్చు! తప్పేం లేదు-దీన్ని పనిగట్టుకుని ప్రతిపక్షం - పేపర్ల రాతలు- విజిలెన్సు దాడుల ఆధారంగా టోటల్‌గా ‘అవినీతి మయం’ అని అరవడం మంచిదికాదు.

1. వి: అయితే ఈ అవినీతిలో మీ మంత్రులపాత్రలేదా ?

చంద్ర : మంత్రుల అనుచరులు చేసిన దానికి మా మొత్తం మంత్రుల్ని అవినీతి పరులనడం మంచిది కాదు. ఏ ఒక్క మంత్రీ ఈ బియ్యం పథంలో వేలు పెట్టలేదు-

2. వి: వేల టన్నుల బియ్యం తాము దగ్గరుండి తరలించారు - పాలకొల్లులో పట్టుకున్న బియ్యం - కరంటు మంత్రిగారి ప్రవేశం....

చంద్ర : అవి బియ్యం కావూ...నేను తిరిగీ మనవి చేసుకుంటున్నాను - అవి ధాన్యం - ధాన్యం.. ధాన్యం... ధ్యానం... ధ్యానం....

బాబుగారు హఠాత్తుగా కళ్ళు మూసుకుని



ధ్యానంలోకి వెళ్ళిపోవడంతో అక్కడ మొత్తం కలకలం చెలరేగింది.

“అరె... అయితే నేను తమిళనాడుకు తరలించిన బియ్యం మాటేంది. అదంతా బాబుగారే అబద్ధం అంటున్నాడు - మతలబేందో కనుక్కోవాల - బాగుంది. ఏదో మంత్రం తయారు చేసుకుంటారు” ఓ మంత్రి చంకలు గుద్దుకుంటూ సంబరపడిపోయాడు-

“అది కాదెన్! రెండొందల పనులు చేయకున్నా చేసినట్లు రికార్డులకు ఎక్కించి బియ్యం మిల్లుల్లో అమ్ముకుంటుంటే ‘విజిలెన్స్’ పట్టుకున్నారు - కేసు రాసింద్రు - నేను ఇంజనీర్లు - అధికార్ల మీదికి నూకిన! దాన్లో నుండి బయటపడే ‘చిట్కా’ ఏదో మన బాబుగారు కనిపెట్టే ఉంటారు - గది కనుక్కుంటే ముందు ముందు మంచిది!”

ఒక్కసారిగా బాబుగారు ధ్యానంలో నుండి బయటపడి ధగధగా వెరిసిపోతున్నట్లు మంత్రులకనిపించింది-

చంద్ర : “అక్కడి కలక్టరుగారు రోజూ రెండు గంటల ధ్యానం - మెడిటేషన్ చెయ్యమంటే చెయ్యడు- మన రాష్ట్రంలో ప్రతి ఒక్కడూ రోజుకు అయిదారు గంటలు ధ్యానం చేస్తే ఈ ఆకలి దప్పులుండవు - కరంటు పీడా - కరువు గోలా ఉండదు - మైండ్‌సెట్ చేసుకుంటే అంతా స్వర్గమే! ఆఁ.. ఆ కలక్టరుగారి బలహీన మానసిక స్థితిలో ధాన్యాన్ని బియ్యమని భ్రమించి అట్లా ప్రకటన చేసిండు - అంతే! మాది నిర్మలమైన ప్రభుత్వం - కేజీ, రెండు కేజీలకు ఎక్కడా కక్కుర్తి పడం!”

3. వి: మరి పంచాయతీరాజ్ పోచారం మంత్రిగారి రాజీనామా - స్టేషనరీ కుంభకోణం - అబ్బో - వారూ, వారి అల్లుడూ వందేండ్లకు సరిపడా ఎడాపెడా కాగితాల కట్టలు... గోదవున్ల నిండా నింపి పారేస్తే రాజీనామా చేయిస్తిరి! అది ‘అవినీతి గబ్బు’ కొడుతుంది గదా...”?

చంద్ర : (మండిపడి) అదే - అవీ నైతిక విలువలంటే - ఆ మంత్రి రోజూ విపరీతంగా ధ్యానం చేసి, అట్లాంటి కుంభకోణాలు.. కుట్రలూ జరిగినపుడు వెంటనే నైతిక విలువలు పాటిస్తారు. నైతిక విలువల మీద కూడా ఒక ఎంక్వయిరీ కమిటీ - నివేదికా...

4. వి: అంటే నైతిక విలువలున్న వాండ్లందరికీ ఇట్లా కటకటాల దెబ్బా... రాజీనామాల బొబ్బలేనా?”

చంద్ర : ముందు మీరు ధ్యానం చెయ్యాలె! అవతల ప్రపంచ బ్యాంకూ... కేంద్ర కరువు బృందం “క్లీన్‌చిట్” ఇస్తుంటే మీరేమో మీ కళ్ళకు కనబడిన వాటినల్లా గిలికి పారేస్తుంటారు - కొన్ని విషయాలను ఈ ‘అద్భుత అభివృద్ధి స్వర్ణాంధ్ర’ సాధించే సమయంలో చూడకుండానే వుండాలె - ఫినిష్”!

విలేకర్లు విసవిసా బయటపడ్డారు-

“అయితే బాబుగారూ.. మేం మొత్తం పరిశుద్ధాత్ములుగా మారిపోయినట్లే? అహఁ.. మా అందరికీ ‘క్లీన్‌చిట్స్’ ఇచ్చారన్నమాట” ఓ మంత్రి ఆనందంగా అన్నాడు.

“అవును- వచ్చే ఎలక్షన్ల వరకూ ఈ అవినీతినీ... అసమ్మతినీ నేను సహించను”.

“మరి నేను గోడౌన్లలో స్టాకు చేసిన బియ్యం సంగతో? వాటినేం చేయను - ఎవరికమ్మను - యాడబడితే ఆడ జనం గోలకు తగులుకుంటున్నారు గదా!”

“అదే మీ పెద్దలోపం! మన విజన్ చాలా దూరం! మరీ వందేండ్లు వద్దు. 2020. ప్రతిపక్షం వాళ్ళ కుట్రల్ని- దుష్ప్రచారాల్ని సమర్థవంతంగా మీరందరూ తిప్పికొట్టి రేపు ఎలక్షన్లలో గెలవాల్నాయె! మనమే ఎందుకు గెలవాలి? స్వర్ణాంధ్ర సాధించడానికి? స్వర్ణాంధ్ర ఎందుకూ? ఈ రాష్ట్రం మౌలిక సదుపాయాలు... అభివృద్ధీ... సూక్ష్మ ప్రణాళికలూ..బార్లూ... హుష్‌కాకీ...!”

వైభవంగా ముగిసిన ‘అక్కినేని నాటికోత్సవాలు’



తెలుగు చిత్రసీమకు దాదాసాహెబ్ పాల్కే అవార్డు ఖ్యాతిని ఆపాదించిన ఘనత డాక్టర్ అక్కినేనిదే. నాటి దేవదాసు నుంచి నేటి ‘మట్టిమనిషి’ వరకూ అక్కినేని నాగేశ్వరరావు నటనా విన్యాసాన్ని ఆంధ్రప్రేక్షకులు వీక్షిస్తూనే వున్నారు. నటనలో షష్ఠి పూర్తి చేసుకున్న అక్కినేని ఎనభై వసంతాలకు చేరువవుతున్నా ఇంకా తొలినాటి ‘ధర్మపత్ని’ ఉత్సాహమే ఆయనలో కనబడుతుంది. అక్కినేని పేరిట నెలకొల్పిన ఎన్నో సాంస్కృతిక సంస్థలకు మరెందరో కళాకారులకు ఆయన ప్రత్యక్షంగాను పరోక్షంగాను ప్రోత్సాహాన్ని అందిస్తూనేవున్నారు. ఈ నేపథ్యంలో వందలాది సాంస్కృతిక, కళాసంస్థలు అక్కినేని పేరుమీదుగా వార్షిక నాటక, నాటిక పోటీలు నిర్వహిస్తూ రంగస్థలి, నాటకరంగానికి ఇతోధిక సేవలందిస్తున్నాయి. ఆపరంపరలో ‘యువకళావాహిని’ సంస్థ గత ఎనిమిదేళ్ళుగా ‘డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్’ రాష్ట్రస్థాయి నాటికల పోటీని నిర్వహిస్తూ సరికొత్త నాటికల ప్రదర్శనకు కృషి చేస్తోంది. ఈ ఏడాది కూడా సెప్టెంబర్ 21, 22 తేదీలలో హైదరాబాద్ రవీంద్రభారతి వేదికపై పోటీ ప్రదర్శనలు జరిగాయి.

రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మక నాటిక పోటీలుగా భాసిల్లుతున్న ఈ ప్రదర్శనలకు రాష్ట్ర నలుమూలలనుంచి ఎందరో నాటక కళాకారులు, మరెందరో సినీనటులు ప్రేక్షకులుగా విచ్చేసి ప్రదర్శనను తిలకించారు. రెండురోజుల కార్యక్రమానికి నిర్వాహక కమిటీ తరపున సంస్థ అధ్యక్షులు లాంకో ఛైర్మన్ సారిపల్లి కొండలరావు, యువకళావాహిని స్థాపక కార్యదర్శి వై.కె.నాగేశ్వరరావు సమన్వయ కర్తలుగా, శంకర్, సతీష్‌బాబు, బుజ్జి సహాయకులుగా వ్యవహరించారు. తుది ప్రదర్శనలకు న్యాయనిర్ణేతలుగా ఎం.బి.కె.వి.ప్రసాద్‌రావు, ఎన్.రవీంద్రరెడ్డి, ఎం.జయంత్ వ్యవహరించారు. ప్రదర్శించిన నాటికల సంపుటిని ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముద్రించి కళాకారులకు, ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావడం నిర్వాహకుల కార్యదక్షతకు నిదర్శనంగా నిలిచింది. అలాగే నూతన నాటికల ఆవిర్భావం జరగాలనే ఉద్దేశంతో కొత్త రచనలకు మాత్రమే ఈసారి నిర్వాహకులు ఆహ్వానం పలికారు. అన్ని జిల్లాల నుండి వచ్చిన 69 నాటికలలో ప్రాథమిక పరిశీలన తర్వాత తుది ప్రదర్శనకు 8 నాటికలు ఎంపికయ్యాయి. వీటిలో గుంటూరు సంస్కృతి కళాసంస్థ ప్రదర్శించిన “గుండె చప్పుడు” ఉత్తమ ప్రదర్శనగాను, శ్రీశయన సాంస్కృతిక కళాసంఘం (శ్రీకాకుళం) వారి “ఎటు” నాటిక ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా నిలిచాయి. వీటితో పాటు విశ్వహిత కళాకేంద్రం(హైదరాబాద్) వారి “శేషప్రశ్న”, కందుకూరి ఆర్ట్స్ అకాడమీ (హైదరాబాద్) వారి “ఆకాశంలో సగం”, శ్రామిక సంస్థ (హైదరాబాద్) వారి “ఉగ్గుపాలు”, అభినయ(ఒంగోలు) వారి “రెడ్‌లైట్ ఏరియా”, కెపిఆర్ఎమ్‌టి కల్చరల్ వింగ్(బాపట్ల) వారి “క్షంతవ్యులు”, యూత్ హిస్ట్రియానిక్స్(యూ.కొత్తపల్లి) వారి “అమ్మ అమ్మబడును” నాటికల ప్రదర్శనలు సామాజిక ఇతివృత్తాలను నేపథ్యంగా చేసుకుని ప్రేక్షకులను రంజింపచేశాయి.

- గంగాధర్ వీర్ల

గుండెచప్పుడు

గుజరాత్ మారణ హోమానికి బలైపోతున్న అమాయిక ప్రజల జీవితాలను గుర్తుకుతెచ్చే ఈ నాటిక హిందూ ముస్లిమ్ భాయి భాయి అనే నినాదంతో ముగుస్తుంది. క్లుప్తంగా కథనాన్ని పరిశీలిస్తే సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన ఇద్దరు ముస్లిమ్, హిందూ యువకులు నగరంలోని మతకలహాల కారణంగా హాస్పిటల్లోవున్న తమవారిని కలుసుకోలేక ‘ఆత్మరక్షణార్థం’ పరస్పరం ఘర్షణకు దిగుతారు. చివరికి తమవాళ్ళను పరాయి మతానికి చెందిన వ్యక్తులు ఆదుకొని ప్రాణాలు నిలబెట్టారని తెలుసుకుంటారు. మతాలు వేరైనా అందరూ చేయి చేయి కలిపి ముందుకు సాగడమే భారతీయుడి నిజమైన గుండెచప్పుడని వారిద్దరూ తెలుసుకోవడంతో నాటిక సమాప్తమవుతుంది.

నాటకరంగం మళ్లీ వికసిస్తుంది

వై.కె.నాగేశ్వరరావు
(యువకళావాహిని)

గత ఎనిమిదేళ్ళుగా నిర్వహిస్తున్న నాటిక పోటీలకు ప్రేక్షకాదరణ బాగా పెరుగుతోంది. కొత్త రచయితలు, రచనలు సృష్టించబడుతున్నాయి. ఒకప్పుడు సినిమాకంటే నాటకరంగం శక్తివంతంగావుండేది. ప్రేక్షకులుకూడా కళాకారుల్ని ఆదరించేవారు. రెండు దశాబ్దాల క్రితం గ్రామస్థాయిలోనే కాక హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, వైజాగ్‌లాంటి నగరాల్లో సైతం పరిషత్ నాటక, నాటికపోటీలు బ్రహ్మాండంగా జరిగేవి. రానురాను పరిషత్ ప్రదర్శనలు తగ్గుముఖం పట్టాయి. నాటక కళ మరింతగా శోభిల్లాలంటే సాంస్కృతిక సంస్థలతోపాటు, దాతలు, ఆర్థికంగా స్థిరపడిన కళాకారులు, ప్రభుత్వ సహకారం ఇంకా పెరగాల్సిన అవసరం వుంది.

ఎటు

డబ్బే ప్రధానంగా మనుగడ సాగిస్తే చివరికి మిగిలేది ఏమిటనేది ఈ నాటిక సారాంశం. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారిపోతున్న నేటిపరిస్థితుల్లో రక్తసంబంధాలను, స్నేహధర్మాన్ని, ఉద్యోగ బాధ్యతల్ని, సిద్ధాంతాన్ని, ఇజాన్ని వదిలేసి మనిషి ఎందుకు డబ్బు చుట్టూ తిరుగుతున్నాడు? భవిష్యత్‌ను ఎటువైపుకు మళ్లిస్తున్నాడని ఈ ప్రదర్శన ప్రశ్నిస్తుంది.

వడలిన పూలు

ఎం.ఆర్.అరుణకుమారి

"రిపబ్లిక్‌డే రోజు స్కూలు ఫంక్షనయ్యాక మనమంతా ఓ చోటుకు వెళదామా?" పారిజాతం మేడమ్ ప్రశ్నకు పిల్లలంతా ఉత్సాహంగా జవాబిచ్చారు.

"వెళదాం మేడమ్!"

"ఎక్కడికి వెళదాం మేడమ్!" తేజేష్ అడిగాడు. పిల్లలంతా కుతూహలంగా చూశారు.

"ఊఁ! ఊహించండి మీరే! చూద్దాం!" ఊరిస్తున్నట్లుగా అడిగింది పారిజాతం.

పిల్లలు వెంటనే తమకు తోచించి చెప్పసాగారు... కామెంటరీ లాగా!

"సినిమా?"

"ఊహుఁ!"

"ఆఁ! ఇంట్లో టీవీ ఛానల్స్‌లో వచ్చే సినిమాలు సరిపోవటం లేదాయేం?"

"జింకల పార్కు?"

"కాదు."

"నేను చూశాను మేడమ్! జింకల పార్కని పేరేగాని జింకలే లేవు"

"ఉయ్యాలూగచ్చు. అంతే!"

"ఆఁ! షుగర్ ఫ్యాక్టరీ?"

"కాదుగా?"

"ఏంతల్లీ! షుగర్ ఫ్యాక్టరీ కెళితే షుగర్ బాగా తినచ్చునా?"

"మిల్క్ డెయిరీకయి ఉండొచ్చు!"

"నష్టాలని డెయిరీ మూసేశారుగా పాపం!"

"ఆహాఁ! నాకు తెలుసు. న్యూట్రిన్ ఫ్యాక్టరీకెళ్తున్నాం!?!"

"కాదని తెలుసుకోమరి!'

"అప్పనంగా చాక్లెట్లు దొరకవనీ తెలుసుకో!"

"అబ్బా! ఇహ మన చిత్తూర్లో చూడదగిన ప్రదేశాలు ఏమున్నాయబ్బా!" అంతవరకూ నవ్వులు, కేరింతలు కొట్టిన పిల్లలు ఆలోచనలో పడ్డారు.

"ఉంది... ఉంది.. బహుశా మీరింత దాకా దాన్ని చూసి కూడా ఉండరు." నవ్వింది పారిజాతం ఇహ సస్పెన్స్ భరించటం తమ వల్ల కాదన్నట్లుగా పిల్లలందరూ గోలగోలగా ఒక్కసారే అరిచారు.

"మీరే చెప్పండి మేడమ్! చెప్పండి మేడమ్!"

"ఉహుఁ! చూడబోతూ చెప్పమనటం... తినబోతూ రుచి అడిగినట్లుంది. మీరే చూస్తారుగా రేపు వచ్చేవాళ్ళంతా... మీ పేరెంట్స్‌తో చెప్పిరండి ఇంటికి రావటం ఆలస్యమవుతుందని. సరేనా?" స్కూలు బెల్ మోగడంతో లేచింది పారిజాతం.

మరునాడు అనుకొన్నట్లుగానే స్కూలు ఫంక్షనయ్యాక కొందరు పిల్లలు ఇళ్ళకెళ్ళిపోతే, కొందరు ప్రోగ్రాములు ఇవ్వటానికి, చూడటానికి పోలీస్ గ్రౌండ్ కెళితే, ఓ ఇరవైమంది పిల్లలు పారిజాతంతో బయలుదేరారు ఆటోల్లో!

దారిపొడవునా పిల్లలు ఆలోచిస్తూ చర్చించుకుంటూనే ఉన్నారు గాని పారిజాతం తమను ఎక్కడకు తీసుకెళ్తున్నారో ఊహించలేకపోయారు. తీరా ఆటోలు దిగాక చూస్తే అదొక వృద్ధాశ్రమం. పిల్లలంతా తెల్లబోయారు.

"ఏమిటి మేడమ్. ఇక్కడకు తీసుకొచ్చారు? ఇక్కడేముందీ చూడ్డానికి!" తేజేష్ మొహంలో నిరుత్సాహం.

"పోండి మేడమ్! ఇక్కడేం చూడాలీ?" పిల్లలంతా కూడా చప్పబడిపోయారు.

"కనీసం పూలతోటన్నా కాదు!"

"కాదని ఎవరన్నారు. ఇది మనసు తోట! అయితే ఈ తోటలో పూలు ఆత్మీయుల ఆదరణ అనే నీళ్ళులేక వడలిపోయి ఉంటాయి. వాటిని కాసేపన్నా కళకళలాడేట్లు చేయడం మానవతా ధర్మం" ఆటో ఛార్జీలు ఇచ్చేసి వస్తూ గంభీరంగా చెప్పింది పారిజాతం. "పదండి చూద్దురుగాని. మీకే అర్థమవుతుంది."

"అవునుగానీ మేడమ్! అనాథలంటే ఎవరూ లేనివారని కదా! మరి ఎవరూ.. అంటే అమ్మా నాన్నలు కూడా లేకుండా ఎలా ఉంటారు?" ఓ అమ్మాయి సందేహ పడింది.

"బహుశా వాళ్ళ అమ్మానాన్నలు చచ్చిపోయి ఉంటారు" ఓ అబ్బాయి చెప్పాడు.

"సరే! మరి వాళ్ళ పిల్లలు, బంధువులు



ఎవరూ ఉండరా?" తేజేష్ చదువులోనే కాదు సందేహాలు అడగటం లోనూ ఫస్టే!

గుండెల్లో గురగురలాడుతున్న వేదన నిట్టూర్పుగా మారింది. "కొందరు నిజంగానే ఎవరూ లేని అనాథలయితే మరికొందరు అందరూ ఉండీ అనాథలవుతారు తేజా!"

"అదెలా?" పిల్లల్లో ఆశ్చర్యం!

"మేడమ్! పండ్లు, స్వీట్లు తీసుకొచ్చాను మీరు చెప్పినట్లే!" అంటూ ఒకతను వచ్చాడు. ఆశ్రమం మేనేజర్ సాదరంగా ఆహ్వానించాడు. అందరూ కలిసి లోపలికి నడిచారు.

"పిల్లలూ! 'నువ్వు పెద్దయ్యాక ఏమవుతావు? ఏం చదువుతావు?' అంటూ చిన్నప్పుడే పిల్లల కోరికలను అడిగి తెలుసుకుంటూ ఆ కోరికలు తీర్చటానికి, తమ కలలు సాకారం చేసుకోవటానికి... తమ ఆశలన్నీ చంపుకొని... తమ రక్తమాంసాలు పణంగా పెట్టి, కాలమంతా కష్టపడి తమ పిల్లల్ని చదివించి ప్రయోజకుల్ని చేస్తారు తల్లిదండ్రులు.

ఏరుదాటాక తెప్ప తగలేసినట్లు... ఆ పిల్లలు తమ తల్లిదండ్రులపైన ఆధారపడే దశ దాటి, వారు తమపై తామే ఆధారపడే దశ వచ్చే సరికి, తమకు నడత, నడక నేర్పిన చూపుడు వేళ్ళు ఉడిగిన వేళ... వారిని పట్టించుకోకుండా... తమ హృదయాల నుండి, తమ జీవితాల నుండి, తమ ఇండ్ల నుండే గెంటేస్తున్నారు. మనిషి జీవన పరిణామ దశల్లో వార్ధక్యం ఓ దశ. అంతేకాదు. అది మరల బాల్యంలాంటిది. తొలి బాల్యం అమాయకత్వమైతే, మలి బాల్యం అనుభవాలతో పండిన జీవన ఫలం లాంటిది. ఆ ఫలసాయంతో మన జీవనాన్ని ఉత్తమంగా మలచుకోవచ్చు. అందుకే అంటారు 'పెద్దల మాట పెరుగన్నం మూట' అని! కానీ, ఈ కంప్యూటర్ యుగంలో... ఫాస్ట్ ఫుడ్స్‌కు, ఫాస్ట్‌ఫాస్ట్ లైఫ్‌కూ అలవాటుపడిపోతున్న తరం... ముసలితనమంటే చేయని తప్పుకు శిక్ష అనుభవించటమే అన్నట్లుగా వడలిన పూలలాంటి వారిని తమ ప్రేమానురాగాలతో సేద దీర్చకుండా అంటరాని వాళ్ళలాగా దులపరించుకొని వెలివేస్తే... వాళ్ళెక్కడికి వెళతారు? ఎలా బతుకుతారు? ఆలోచించండి. ఏ పుణ్యాత్ములో ఏర్పాటు చేసే ఇలాంటి ఆశ్రమాల్లో... అందరూ ఉన్నా... ఎవరూ లేని అనాథల్లా... ఆశ్రయం పొందక తప్పదు కదా! అయినా వారి మనసుల్లో మాత్రం ఆత్మీయుల కోసం, కన్న బిడ్డల ఆదరణ కోసం, ఆప్తుల పలకరింపుల కోసం ఎంతగానో తహతహలాడ్తూ ఉంటాయి. మిమ్మల్ని చూస్తే.. తమ మనవలను తలచుకొంటూ వారినే చూసినంత సంతోషంతో... ఎంతో ప్రేమగా మిమ్మల్ని పలకరిస్తారు. మీరు వాళ్ళను అవ్వా! తాతా! అని పిలిస్తే ఎంత సంబరపడిపోతారో! ఇదిగో! ఒక్కొక్కళ్ళు ఒక్కొక్కరికి... ఈ పండ్లు, స్వీట్లు అందించండి. వాళ్ళ ఆనందం... ఆశీర్వాదాలు పంచుకోండి" పారిజాతం గద్గద స్వరంతో చెబుతుంటే పిల్లలంతా నిశ్శబ్దంగా విన్నారు.

"అమ్మా! బాగున్నావా తల్లీ! నువ్వు నిండు నూరేళ్ళూ... మా ఆయుష్షు కూడా పోసుకోవాలి!" పారిజాతం తరచు వస్తుండటంతో అందరికీ చిరపరిచితురాలు. ప్రతిఒక్కరూ ఆమెను పలకరిస్తూ ప్రేమగా ఆశీర్వదిస్తున్నారు.

పిల్లలందించే పండ్లు స్వీట్లు అందుకొంటూ "బాగున్నారా!" అన్నవాళ్ళ పలకరింపుతో పరవశించి పోతున్నారు. తమ దగ్గరకొచ్చిన పిల్లలబుగ్గలు పుణికి సంతోష పడిపోతున్నారు. తమ బిడ్డల అనాదరణ, మనవలను తలచుకొంటూ కళ్ళనీళ్ళ పర్యంతమై పోతున్నారు."వెయ్యేళ్ళు జీవించ"మని చేతులతోనే పిల్లలకు దిష్టి తీసి మెటికలు విరుస్తున్నారు. తమకు తోచిన మంచి మాటలు చెబుతున్నారు. కమ్మని కథలు చెబుతున్నారు. తమకు వచ్చిన పాటలు పాడుతున్నారు. పిల్లల చేత పాడించుకొని వింటున్నారు. వాళ్ళ మాటలు వింటూ

మైమరచిపోతున్నారు.

అక్కడంతా ఓ ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. క్షణాల్లో! ఆ వృద్ధుల్లోనే కాదు పిల్లల్లో కూడా ఆనందోత్సాహాలు... వాళ్ళకు తెలియకుండానే వెల్లివిరుస్తున్నాయి. ఎంతసమయం గడుస్తోందో తెలియనంత వేగంగా మధ్యాహ్నమైంది.

"పాపం! మీకు ఆకలేస్తుందేమో! మీ అమ్మానాన్నలు ఎదురు చూస్తుంటారేమో! ఆలస్యమైతే కంగారు పడతారు. వెళ్ళిరండి. మళ్ళీ రండి ఎవరికీ పనికిరాని ఈ ముసలోళ్లని చూడ్డానికి!" పెదవులు నవ్వుతున్నా కళ్ళల్లో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి.

వాళ్ళను వదలలేక వదుల్తున్నట్లుగా బయలుదేరారు పిల్లలు. టాటాలు, బైబైలు చెబుతూ తేజేష్ మాత్రం రెండు మూడుసార్లు పిలిచినా రావటంలేదు. ఓ ముసలావిడ చేతిని గట్టిగా పట్టుకొని లాగుతున్నాడు. రమ్మని బలవంతం చేస్తూ మారాం చేస్తున్నాడు. ఆవిడ కన్నీళ్ళతో రానని నచ్చ చెబుతోంది.

"ఏమిటి తేజా! ఏమయింది?" పారిజాతం వాళ్ళ దగ్గరకు వచ్చింది.

"చూడండి మేడమ్! ఇంటికి రమ్మంటే రానంటోంది" తేజేష్ ఫిర్యాదులో 'మీరు చెప్పండిరమ్మని' అన్న అభ్యర్థన కూడా ఉంది.

"నీకున్న ప్రేమ మీ నాన్నకు ఉండుంటే నేనిక్కడ ఎందుకుంటాన్రా తండ్రీ" అని తేజేష్ చేతుల్లో తలవాల్చి వలవలా ఏడుస్తోంది. పారిజాతానికి అర్థమయీ కాకుండా అయోమయంగా అన్పించింది. హృదయ విదారకంగా రోదిస్తున్న ఆమెనేమని ఓదార్చాలో తోచనట్లుగా నిలబడిపోయింది. అందరి చూపుల్లో విషాద భరితమైన నిస్సహాయత!

"వాడు పసివాడుగా ఉన్నప్పుడే ఆయన పోయినా నాలుగేండ్లు పాచిపని చేసి... వాడిని పెద్ద చదువులు చదివించాను. పెద్ద ఉద్యోగం, పెద్దింటి పెళ్ళాం... ఈ ముసలి అమ్మ... పాచి పని చేసిన పనిమనిషి.. పాచివాసన... కనీసం పని మనిషిగా కూడా పనికి రాకుండా పోయాను.. అంత పెద్ద ఇంట్లో దిష్టి బొమ్మకుండే విలువ కూడా నాకు లేకపోయె! మనమల ముద్దుమురిపాలతో కృష్ణా! రామా! అనుకొంటూ కడతేరాల్సిన బతుకు ఆశ్రమం పాలయింది. తనకేదైనా ఆపదవస్తే 'భగవంతుడా!' అని మొరపెట్టుకొనే కప్ప సాక్షాత్తు ఆ భగవంతుని కాలికిందే నలిగిపోతే ఇంకెవరికి విన్నవించుకోగలదు. ముసలితనంలో అమ్మానాన్నలను తమ బిడ్డలకన్నా మిన్నగా చూపించుకోవాల్సిన బిడ్డలే ఇలా చేస్తే ఇహ మా బాధ ఎవరికి చెప్పుకోవాలి!"

ఆవిడ మాటలు గుండెల్ని పిండుతున్నాయి. "వెళ్ళు నాన్నా! వెళ్ళు! నేను ఊరికి వెళ్ళానని కదరా చెప్పారు. అలాగే అనుకో! నన్నిక్కడ చూశానని చెప్పొద్దు.. కోప్పడతారు. మీ అమ్మ కొడుతుందేమో!" తేజేష్‌ను వదలలేక వదిలింది బుగ్గలు ముద్దాడి.

"నాన్నమ్మా! నాన్నమ్మా!" అంటూ తిరిగి తిరిగి చూస్తున్న తేజేష్‌ను మిగిలిన పిల్లలను తీసుకొని భారమైన గుండెతో బయటకు నడిచింది పారిజాతం.

పిల్లల్లో కూడా ఓ విధమైన దిగులు కనిపించింది. "మేడమ్! మనం అప్పుడప్పుడూ హాలిడేస్‌లో ఇక్కడకు రావచ్చా? వద్దామా?" అని అడిగారు.

"ఓ! తప్పకుండా!" పారిజాతం మొహం సంతోషంతో విప్పారింది.

✤ ✤ ✤

"తేజా! ఇది మీ ఇల్లా? అనాథాశ్రమాల కోసం మా క్లబ్ తరఫున చందాలు వసూలు చేస్తున్నాం. మీ డాడీని పిలుస్తావా?" తమ ఇంటికి వచ్చిన పారిజాతం బృందాన్ని హాల్లో కూర్చోబెట్టి, లోపలకెళ్ళి తల్లిదండ్రులను తీసుకొచ్చాడు తేజేష్.

"మీరంటే మా వాడికి చాలా అభిమానమండీ. డబ్బులు ఎక్కువ ఇవ్వమంటున్నాడు" నవ్వుతూ చెప్పాడు తేజేష్ తండ్రి.

వెంటనే అందరూ నిర్ఘాంతపోయేలా, అతని తల్లిదండ్రులు లజ్జాభారంతో తలలు వంచుకునేలా మాటల పిడుగులు కురిపించాడు తేజేష్.

"అదేం కాదు. మీరు డబ్బులు దండిగా ఇస్తేనే కదా ఆశ్రమాలు ఎక్కువ ఏళ్ళు ఉంటాయి. డబ్బుల్లేక ఆశ్రమాలు మూసేస్తే.. రేపు మీరు ముసలాళ్ళయ్యాక ఎక్కడ ఉంటారు మరి?!?" ✤

ఎక్కువ చదివిన వాడే వరుడు!

కొండబాబు

"అమ్మాయి అన్ని విషయాల్లో బాగానే ఉంది గానీ ఒక్కటే అభ్యంతరం" నాన్చుతూ అంది రాజ్యలక్ష్మి.

"చదువే గదా!" అన్నాడు పరమేశ్వరరావు టాక్సీలోకి వస్తున్న చల్లగాలిని ఆస్వాదిస్తున్న ఇందిర అన్నావదినల వైపు తిరిగింది.

"ఏం చదువు తక్కువా?" అంది. వాళ్ళు ముగ్గురూ సుమన్‌తో కలిసి పెళ్ళి చూపులకెళ్ళొస్తున్నారు. రాజ్యలక్ష్మి, పరమేశ్వరరావుల పెళ్ళీడుకొచ్చిన కొడుకు సుమన్.

"ఏం ఇందిరా, పిల్ల చదువు గురించి నువ్వు కనుక్కోలేదా ఏమిటి?" అనడిగింది రాజ్యలక్ష్మి.

"ప్రత్యేకంగా కనుక్కోలేదు కానీ, వాళ్ళే చెప్పారు కదా! ఎమ్‌కామ్‌తో పాటు ఇ-కామర్స్ చేసింది. ఇంకేదో అలాంటి కోర్సేదో చదువుతోందట కదా!"

"అవును మన సుమన్ కంటే ఎక్కువ చదివింది. మనవాడు పీజీయే కదా చదివాడు. వెంటనే ఉద్యోగమొచ్చి పైకి చదివించలేదు మనం! మనవాడి కంటే అమ్మాయి ఎక్కువ చదివితే ఏం బాగుంటుంది?' అడిగింది రాజ్యలక్ష్మి.

ఇందిర చోద్యంలా చూసింది.

"ఏరా భడవా నీ సంగతో?" అంది ఇందిర మేనల్లుణ్ణుద్దేశించి.

నవ్వాడు సుమన్. "చదువు ఎక్కువుంటే బాగానే ఉంటుంది గానీ.. ఎవరైనా అడిగినప్పుడు ఆమె నా కంటే ఎక్కువ చదివిందంటే ఏం బావుంటుంది?""

"అవునమ్మాయ్... పిల్లాడి కంటే పిల్ల ఎక్కువ చదివితే ఏం బాగుంటుంది.. మనలో మాట.. ఆడది ఎక్కువ చదివితే మొగుణ్ణి లెక్క చేస్తుందా?" అంది రాజ్యలక్ష్మి నచ్చునట్లు.

"అవునమ్మా... మనవాడి కంటే కాస్త తక్కువ చదివినమ్మాయయితేనే నయం" అన్నాడు పరమేశ్వరరావు.

* * *

"అందుకే ముందే చెప్పాను. ఎక్కువ చదివిస్తే అంతకంటే ఎక్కువ చదివిన వాడిని తీసుకురావాలి... అని. ఎక్కువ చదివినవాడు కావాలంటే మన స్తోమత సరిపోదు" నిట్టూర్చింది అన్నపూర్ణమ్మ. కేవలం చదువు వల్ల సంబంధం తప్పిపోవడం భరించలేక.

విశ్వేశ్వరం ఏం మాట్లాడలేదు.

"దీని విషయమే సమస్యగా ఉంది. రెండోది కూడా మంచి మార్కులొస్తున్నాయని ఎక్కువ చదువుతానంటోంది.. మీరూ తందానా అంటున్నారు. దాని చదువునిక ఆపేయిద్దాం" అంది.

అక్కడే ఉన్న ఇద్దరు కూతుళ్ళూ స్తన్నయ్యారు. వాళ్ళ నాన్న ఏం మాట్లాడలేదు. సమస్యకు కారణమేమిటో తెలియక రెండో అమ్మాయి చదువుకు దాదాపు ఫుల్‌స్టాప్ పడింది. ఇలా ఎందరికో...!

* * *

అబ్బాయి కంటే అమ్మాయి తక్కువ చదువుకున్నదై ఉండాలి. అమ్మాయి ఎక్కువ చదివితే అంతకు మించిన వాణ్ణే వరుడిగా తేవాలి... అనే మాటలు ఇళ్ళల్లో వినబడుతుంటాయి. అలా కాకపోతే నోళ్లు నొక్కుకునే ధోరణీ సమాజంలో ఉంది.

అమ్మాయి, అబ్బాయి కంటే తక్కువ చదువుకోవాలనేది ఎక్కణ్ణుంచి పుట్టింది? దీనివల్ల నష్టం ఏమిటి ? అనేవి ప్రశ్నలు.

రెండింటికీ కారణం ఒకటే. పితృస్వామిక భావజాలం....దాని నుంచి ఉద్భవించిన సంప్రదాయం. ఏ విషయంలోనూ స్త్రీ పురుషుడి కంటే మించి ఉండరాదని, ఉంటే పురుషాధిక్యానికి ప్రమాదం ఏర్పడుతుందనీ చెప్పిన సంప్రదాయ భావజాలం నుంచి వచ్చిందిది. ఇది భావజాలంగా కాకుండా పలుకుబడులుగా, పద్ధతులుగా..., మళ్ళీ అవి పలుకుబడులుగా.. ఇలా పునరావృతమవుతూంటాయి.

నేటి ఆధునిక సమాజంలో కూడా ఈ పేరిట స్త్రీ భావాలను కుదించే, కాలరాచే ప్రయత్నాలు జరుగుతునే ఉన్నాయి. ఎత్తు, వయసులో, చదువులో అన్నింటా పురుషుడి ఆధిక్యం ఉండి అతని చెప్పు చేతల్లో ఆమె ఉండాలనేదే వాటి లక్ష్యం. అంటే బలంలోను, బుద్ధిలోనూ రెండింటా అతని ఆధిక్యం కొనసాగించమన్న మాట. ఇలాంటి పలుకుబడులకు, భావజాలానికి లోనవుతున్న పరిస్థితిలో ప్రధానంగా దెబ్బ తగులుతున్నది స్త్రీ చదువులకే. కాబట్టి వాటిని నిరసించాలి. నిరసించే వారిని ఆహ్వానించాలి.

స్త్రీ ఎక్కువ చదువుకుంటే వారి వివాహాలు కష్టమవుతాయనడం సరైంది కాదు. వివాహం ఒక్కరి అవసరమే కాదు. పురుషుడికీ అవసరమే. అంతే కాదు కులమతాలకతీతంగా వివాహానికి సిద్ధమయితే ఇలాంటి చిన్న ఆటంకాలన్నీ తగ్గిపోతాయి. స్త్రీకి చదువు కేవలం అలంకార ప్రాయం అనుకోవడం వల్లే వివాహం వంటి సాకులతో స్త్రీ చదువుకు ఆటంకం కలుగుతోంది. చదువు లోకజ్ఞానం కోసం... అంతకుమించి... తక్షణావసరంగా తన కాళ్ళపై తాను నిలబడే ఉపాధి కోసం... ఆర్థిక స్వావలంబన కోసం అని అందరూ గుర్తించాలి. స్త్రీ, పురుష లిద్దరికీ భావాల్లో ఇష్టం ఏర్పడటం ముఖ్యం తప్ప చదువు ఎక్కువ తక్కువలు పెళ్ళికి ఆటంకం కారాదు. ❖

పాఠక స్పందన

టూరిస్ట్‌గైడ్ బాగుంది

సెప్టెంబర్ 22 ఆదివారం ప్రజాశక్తి అనుబంధంలో టూరిస్ట్ గైడ్ శీర్షికన ప్రచురించిన 'కుక్కుటేశ్వరాలయ విశిష్టత' గురించి తెలుసుకోవడం మాకెంతో ఆనందాన్ని కలిగించింది. ఈ ఆలయం గురించి, ఆలయ చరిత్ర గురించి విపులంగా మాకు తెలియజేసిన ప్రజాశక్తికి నా శుభాభివందనాలు. చదువుతున్న కొద్దీ మా మనసంతా ఆనందసాగరంలో ఓలలాడింది.

- మేడూరి సత్యనారాయణ, తిరువూరు, కృష్ణాజిల్లా

నవీన ఆవిష్కరణలు రావాలి..

పిల్లల్లో హేతువాద భావాలు' పెంపొందించటం వారి మానసిక పరివర్తనకు ఏ విధంగా దోహదపడుతుందో ఈ వారం వ్యాసంలో రచయిత చక్కగా వివరించారు. ప్రతీ విషయాన్ని గుడ్డిగా నమ్మేయటం జాతిపురోగతికి గొడ్డలి పెట్టు. నవీన పోకడలతో రేపటి సాంస్కృతిక, సామాజిక, సాంకేతిక రంగాలను ఆవిష్కరించాలన్న తత్వం ఇప్పటి నుండి పిల్లల్లో పెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది!!

- కోనే సతీష్ కుమార్, శ్రీకాకుళం

కళ్ళకు కట్టిన 'కరువు కోరలు'

సెప్టెంబర్ 22 ఆదివారం అనుబంధంలో 'కరువు కోరలు' అనే కథ చాలా బాగుంది. ప్రస్తుత కాలంలో కరువు బారిన పడిన జీవితాలు ఇలాంటివి ఎన్నెన్నో ఉన్నాయని రచయిత ఒక ఉదాహరణ మాత్రమే ఇచ్చారు. కరువు బాధలను కళ్ళకు కట్టినట్లు తన కథలో మలిచారు. ఇలాంటి మంచి కథ రాసిన రచయితకు, ప్రచురించిన ప్రజాశక్తికి నా కృతజ్ఞతలు

-టి.నర్సింహ్మా, ధర్మన్నగూడెం

అది "పాలీఫోనిజం"

సెప్టెంబర్ 22వ తేదీ ఆదివారం ప్రజాశక్తిలో కళాసాహితిలో ప్రచురించిన పాలీఫోనిస్ట్ నాగేశ్వరరావు పరిచయం బాగుంది. పాలీ ఫోనిజం అనేది గ్రీకు పదబంధం. పాలీఫోనిస్ట్ అంటే బహుగాత్రధారి అని అర్థం. వెంట్రిలాక్విజమ్ అనే లాటిన్ పదబంధానికి కడుపుతో మాట్లాడటం అని అర్థం. వెంట్రిలాక్విజం - పాలీఫోనిజం ఒకే కళకు గల రెండు పేర్లు. వ్యాసంలో 'పోలీఫోనిజం' అనిరాశారు. సంపాదకులు సరిదిద్దవలసి ఉంది.

- డా॥ రాపోలు సత్యనారాయణ, పాలకుర్తి